క్లుప్తంగా

రంజాన్ తోఫా పంపిణీ



తోఫా కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: పట్టణంలోని షాదిఖానలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఆదివారం బేతంచెర్ల ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ పేద ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. సమాజసేవలో యువత పాలుపంచుకొని ఆదర్శ జీవనం గడపాలని ఈ సందర్భంగా మండల ఖాజీ నూర్ అహ్మద్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలీ, ఖాజ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎండబ్ల్యూ కమీటీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్షావలి, సద్దాం అలీబేగ్, ట్రెజరర్ దస్తగిరి, సభ్యులు షేక్షన్, మహబూబ్‌వలీ, సలాం, హయాత్,సుభహాన్, సమోస వలీ పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు, చీరల పంపిణీ



నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని ఎంఐఎం నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎస్ఎండీ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఆదివారం పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరకులు, చీరల పంపిణీ చేశారు. ఆయన స్వగృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎండీ ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జకాత్ రూపంలో పేదలకు వీలైనంత సహాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్, నిజాంమొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాత క్యాలెండర్ ఆవిష్కరణ



త్రైత సిద్ధాంత క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు తెలుగు పండుగల విశిష్టత, భగవద్గీత వచనాలు పొందుపరచడమేకాకుండా ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే సరళమైన భాషలో రూపొందించారన్నారు. కార్యక్రమంలో వైస్సార్‌సీపీ నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చల్లా విక్రాంత్ రెడ్డి, రామన్న, సేవా సమితి అధ్యక్షుడు నరేంద్ర, రామక్రిష్టారెడ్డి, జనార్ధన్, రామక్రిష్ణ, సురేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బుగ్గనను కలిసిన దూదేకుల సంఘం నాయకులు



మంత్రికి బొకే అందజేస్తున్న నాయకులు

డోన్ టౌన్ : స్థానిక స్వగృహంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ఆదివారం నూర్‌బాషా దూదేకుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విజయానికి తమవంతు కృషి చేస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు మౌలాలి, పెండేకల్లు హస్సున్, జాఫర్, ఫారెస్టు మౌలాలి, క్వాలిటీ రహిమాన్, అక్బర్, క్వాలిటీ అబ్దుల్లా, బాబు, బ్యాటరీ షేక్షా, పాతపేట టైలర్ రహిమాన్, మహబూబ్ బాషా తదితరులు ఉన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు



బుగ్గానిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న చైర్మన్ చలం రెడ్డి

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలు ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. ఆదివారం బేతంచెర్ల నగర పంచాయతీలోని బుగ్గానిపల్లెలో వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మధు, మాజీ ఎంపీటీసీ రంగస్వామి, నాయకులు పిట్టల మధుకుమార్, మద్దయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, రామచంద్రుడు, విజయుడు, వెంకటేశ్వర్లు, మునగాల రాజు, సుబ్బరాయుడు, సురేంద్రనాయుడు, సంజీవుడు, శ్రీనివాసులు, క్రాంతికుమార్, హరి, జశ్వంత్‌రెడ్డి, పవన్, భాస్కర్ పాల్గొన్నారు.

పశువులకు వడదెబ్బ ముప్పు

- అప్రమత్తత అవసరం
- కోవెలకుంట్ల పశు వైద్యాధికారి కృష్ణకుమార్ సూచనలు



కుందూనదిలో సేద తీరుతున్న పశువులు

కోవెలకుంట్ల: ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదవుతుండటంతో పశువులకు వడదెబ్బ ముప్పు పొంచి ఉంది. ఎండ తీవ్రత కారణంగా పశువులు వడదెబ్బబారిన పడే ఆస్కారం ఉందని, పశుపోషకులు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోవెలకుంట్ల పశు వైద్యాధికారి కృష్ణకుమార్ సూచించారు. పశువులు వడదెబ్బబారిన పడే పరిస్థితులు, చికిత్స,నివారణ చర్యలను పాడి రైతులకు తెలియజేస్తున్నారు. వాతావరణంలో ఉష్ణోగ్రత ఎక్కువైనప్పుడు పశువు మెదడులోని హైపోథలామస్ అనే భాగం స్వే గ్రంథుల మీద పర్యవేక్షణ కోల్పోతుంది. దీని వల్ల స్వేదగ్రంథులు చెమటను అధికంగా ఉత్పత్తి చేస్తాయి. చెమట ద్వారా శరీరంలోని ధాతువులు ఉప్పు ఎక్కువగా కోల్పోయి జీవక్రియ దెబ్బతింటుంది. శరీర ఉష్ణోగ్రత పెరిగి శ్వాస, గుండె, నాడి, మూత్రపిండాల విధులు తగ్గిపోయి పశువుల ఆరోగ్య పరిస్థితి విషమించి కోమాలోకి జారుకుని శ్వాస ఆడక మరణిస్తాయి.

వడదెబ్బ లక్షణాలు, చికిత్స

- ఆవుల్లో శరీర ఉష్ణోగ్రత 103 డిగ్రీల సెల్సియస్‌కు మించుతుంది. చర్మం మృదుత్వం తగ్గిపోయి గట్టి పడుతుంది. నోటితో గాలి పీల్చుకోవడం, నోటి వెంట చొంగ కారడం జరుగుతుంది. ఆవులలో పాల దిగుబడి, పునరుత్పత్తి, చూడుకట్టే శాతం తగ్గి గర్భస్రావం అయ్యే అవకాశం ఉండగా, ఎద్దుల్లో వంధ్యత్వం వస్తుంది. తీవ్రత ఎక్కువ అయినప్పుడు పక్షవాత లక్షణాలు సంభవించి క్రమంగా కోమాలోకి వెళ్లి మరణిస్తాయి.
- వడదెబ్బకు గురైన పశువులను వెంటనే నీడ ప్రాంతానికి మార్చి వీలైతే ఫ్యాన్లు లేదా కూలర్ల సాయంతో చల్లని గాలి అందించాలి. బాగా ఎండగా ఉన్న సమయాల్లో పశువులను చల్లని నీటితో పలుసార్లు కడగాలి. చల్లని నీరు తాగడానికి అందుబాటులో ఉంచి నొప్పులను తగ్గించడానికి నివారణ(అనాల్జేసిక్) మందులను వాడాలి. రక్తంలోకి డెక్స్‌ట్రోజ్ సెలైన్, లవణ ద్రావణాలు ఎక్కించాలి.

వడదెబ్బ నుంచి పశువుల సంరక్షణ

వేసవిలో పశువులు వడదెబ్బబారిన పడకుండా గంటకు ఒకసారి పశువులను నీటితో తలతోసహా తడపాలి. తాగునీటికి ఉపయోగించని కుంటల్లో పశువులను వదలాలి. నీటి వసతి ఉన్న పాడి రైతులు రోజుకు నాలుగైదుసార్లు పశువులను నీటితో తడపాలి. వేడిగాలి తగలకుండా పశువుల పాక చుట్టూ గోనెసంచులు కట్టి వాటిని నీటితో తడుపుతుండాలి. పశువుల పాకల్లో తుంపర్లను చిమ్మే నీటి పైపులను ఏర్పాటు చేసి నీటిని నిల్వ చేసిన తొట్టి నుంచి చిన్న మోటారు సాయంతో నీటిని పైపుల ద్వారా తుంపర్ల రూపంలో వదలాలి. పశువుల పాకకు సమీపంలో భవనంపై నీటి తొట్టిని ఏర్పాటు చేసుకుని వాటిని పైపులతో పశువుల పాకలోకి అమర్చి స్ప్రింకర్లతో మోటారు లేకండా నీటిని చల్లవచ్చు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఎండ తగ్గేవరకు రెండు గంటలకోసారి పది నిమిషాలపాటు నీటిని చల్లాలి. పశువులకు వడదెబ్బ తగిలితే వెంటనే దగ్గరలోని పశువైద్యాధికారిని సంప్రదించాలి. వేసవిలో పశువులను ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య మేతకు వదలకూడదు. తాగేందుకు చల్లని తాగునీరు ఎల్లప్పుడు అందుబాటులో ఉంచాలి. కొట్టాలను బాగా ఎత్తుగా నిర్మించుకుని పైన ఎండుగడ్డితో కప్పి ఎండగా ఉన్న సమయాల్లో దాని మీద నీళ్లు చల్లుతుండాలి. పశువుల పాకల్లో వడగాలి వస్తున్న దిక్కుల్లో గోనెసంచులు కట్టి నీళ్లు చల్లుతుండాలి. నీటిశాతం ఎక్కువగా ఉన్న మేపు (పచ్చిగడ్డి, పాతరగడ్డి, హైడ్రోఫోనిక్స్ గడ్డి) పెట్టాలి. మరీ ఎక్కువగా దాణా, ఉడికించిన ధాన్యాలు పెడుతున్నప్పుడు కొంచెం వంటసోడా కలపడం వల్ల ఎండ వేడిమికి గురైన పశువుల్లో వచ్చే అజీర్తి సమస్యలను నివారించవచ్చు.

వడదెబ్బ తగలడానికి ముఖ్య కారణాలు

- గాలిలో తేమశాతం అధికంగా ఉండటం
- వాతావరణ ఉష్ణోగ్రత పెరగడం
- పశువులు పాక సామర్థ్యానికి మించి ఉండటం
- నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు
- వడగాలులు వల్ల, పశువులు ఒత్తిడికి లోనవడం వల్ల

వ్యవసాయానికి ఈ వారం విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లోనే తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామమోహన్ చెప్పారు. కోవెలకుంట్ల, కలుగొట్ల, గుళ్లదూర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, రేవనూరు, కలుగొట్ల, కోవెలకుంట్ల, పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు ఫీడర్లకు సంబంధించి ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఆయన వివరించారు.

సంజామల: మండలంలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటిపూట ఏడు గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ దుర్గ శ్రీనివాస్ తెలిపారు. సంజామల, ఆకుమల్ల, పేరుసోముల, నొస్సం సబ్‌స్టేషన్ల పరిధిలోని ఫీడర్ల సంబంధించి విద్యుత్ సరఫరా వేళలు ఈ సందర్భంగా ఏఈ వివరించారు. ముక్కమల్ల, ఆల్వకొండ, రెడ్డిపల్లె, వసంతాపురం, కమలపూరి, ముదిగేడు, కానాల, అక్కంపల్లె, గిద్దలూరు, ఆర్.లింగందిన్నె, రామిరెడ్డిపల్లె, మిక్కినేనిపల్లె ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఏఈ దుర్గ శ్రీనివాస్ వివరించారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట



మహిళలకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్యాపిలి: సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం మహిళల అభివృద్ధికే పెద్దపీట వేస్తోందని జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, జంగం చంద్రశేఖర్, గండికోట రామాంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని నల్లమేకలపల్లి, డి. రంగాపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తేనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బలంగా నమ్మారని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా తదితర పథకాలు అమలు చేశారని, మహిళల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు నేరుగా జమ చేశారని గుర్తు చేశారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామిరెడ్డి, బోరెడ్డి కృష్ణారెడ్డి, పర్వతం వాసురెడ్డి, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామాలు అభివృద్ధి



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్యాపిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మండల కోఆప్షన్ మెంబర్ జలదుర్గం రసూల్ అన్నారు. మండల పరిధిలోని జలదుర్గంలో 156వ బూత్ పరిధిలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జలదుర్గం రసూల్ మాట్లాడుతూ టీడీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండేదన్నారు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే గ్రామాల్లో ఒక్కసారిగా అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని తెలిపారు. గ్రామాల్లో తాగు, సాగు నీరు అందించడంతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు నెల్లూరి నాగరాజు, నడిమిదొడ్డి జాకీర్, ఖాదర్‌బాష, సుభాన్, ఖాసీం, గుండాల్‌వలి, హుసేన్‌పీరా, ఈదురుబాష, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

అంతా ఉత్తుత్తి చేరికలే!

- చేరింది ఆరు కుటుంబాలు... ప్రచారంలో మాత్రం వంద కుటుంబాలట
- సొంతపార్టీ వారికే కండువాలు కప్పుతూ తమ్ముళ్ల పైశాచికానందం
- వెల్లువెత్తుతోన్న విమర్శలు



నాడు: గతంలో టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డితో పరమేశ్వర్ రెడ్డి(ఫైల్)



నేడు శనివారం: అదే పరమేశ్వర్‌రెడ్డికి పచ్చ కండువా కప్పుతున్న బీసీ జనార్ధన్ రెడ్డి

సంజామల: టీడీపీ నాయకుల ప్రచారార్భాటాలు మితిమీరుతున్నాయి. కప్పినవారికే మళ్లీ.. మళ్లీ పచ్చకండువాలు కప్పుతూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్న టీడీపీ నాయకుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైఎస్సార్‌సీపీ నుంచి వలసల పరంపర అంటూ టీడీపీ నాయకులు పైశాకానందం పొందుతున్నారని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అంతా ఉత్తుత్తి చేరికలే అంటూ ఎద్దేవా చేస్తున్నారు సామాన్యులు సైతం. మండల పరిధిలోని గిద్దలూరు గ్రామానికి చెందిన 100 వైఎస్సార్‌సీపీ కుటుంబాలు శనివారం టీడీపీలో చేరాయంటూ తమ్ముళ్లు సోషల్ మీడియాలో చేసిన ప్రచారార్భాటాన్ని ఆ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బత్తుల రామచంద్ర రెడ్డి సైతం తప్పుపట్టారు. వైఎస్సార్‌సీపీ నుంచి ఆరు కుటుంబాలు వెళ్లాయని, అయితే వారితోపాటు వెళ్లిన టీడీపీ వారికి పచ్చకండువాలు కప్పి ఆ పార్టీ నాయకులు పైశాచికానందం పొందుతున్నారని విమర్శించారు. పరమేశ్వర్ రెడ్డి, రామ కృష్ణారెడ్డి, విశ్వనాథ్‌గౌడ్, తిరుపాలు, శికామణి యేసు, బొడ్డు రామచంద్ర రెడ్డి, వలి తదితరులు వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీ చేరినట్లు ప్రచారం చేసుకున్నారని, వీరందరూ 2019లో టీడీపీ తరుపున తిరిగిన వ్యక్తులే అని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీకి ఉన్న ప్రజాదరణను ఓర్వలేక టీడీపీ నాయకులు సోషల్ మీడియా గేమ్ ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి ఉత్తుత్తి ప్రచారాలకు ఇప్పటికైనా స్వస్తి చెప్పాలని, లేని పక్షంలో ప్రజల తిరుగుబాటు చవిచూస్తారని టీడీపీ నాయకులను రామచంద్ర రెడ్డి హెచ్చరించారు.

గ్రామాలకు తాగునీటి సరఫరా

కొలిమిగుండ్ల: అవుకు రిజర్వాయర్ నుంచి సీపీడబ్ల్యూస్కీం మూడో ఫేజ్ కింద కొలిమిగుండ్ల మండలంలోని తొమ్మిది గ్రామాలకు తాగునీటి సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. రూ.8.5 కోట్లతో ఏర్పాటు చేసిన ఈస్కీంను ఇటీవలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించారు. రెండు రోజుల క్రితం అంకిరెడ్డిపల్లె సమీపంలో ట్యాంక్‌ల వద్ద మోటార్లు అమర్చి నీటి సరఫరా చేస్తున్నారు. అంకిరెడ్డిపల్లెలో బోర్లలో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టడంతో యుద్ధప్రాతిపదికన గ్రామంలోని ఓవర్ హెడ్‌లోకి అవుకు జలాలు చేరేలా చర్యలు తీసుకున్నారు. అవుకు జలాలు రాకతో గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు తొలగిపోయాయి.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టండి



ఆర్ కొత్తపల్లెలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బుగ్గన

బేతంచెర్ల: పేదల గడపవద్దకే సంక్షేమ పథకాలు అందజేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఉర్దూ అకాడమీ, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలీ, ఖాజా, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లెలో ఆదివారం సర్పంచ్ మహాలక్ష్మి, ఎంపీటీసీ మునేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలతో గ్రామీణాభివృద్ధికి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేసిన కృషిని వారు ప్రజలకు వివరించారు. ఏళ్లతరబడి నెలకొన్న తాగునీటి సమస్యకు రూ. 351 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ నుంచి తాగునీరు తెచ్చి శాశ్వత పరిష్కారం చూపారన్నారు. సింగిల్‌విండో అధ్యక్షులు నారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, నాయకులు శివ రామిరెడ్డి, వెంగలరెడ్డి లక్ష్మిరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, రామ సుబ్బారెడ్డి, మునీంద్రారెడ్డి, రమణ, బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ఓటేయండి



కోవెలకుంట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కర్రా గిరిజ, కాటసాని మేధశ్రీరెడ్డి

కోవెలకుంట్ల: ఐదేళ్లుగా పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోడలు మేధశ్రీరెడ్డి, కుమార్తె ప్రణీతారెడ్డి పిలుపునిచ్చారు. ఆదవారం కోవెలకుంట్ల పట్టణంలోని స్కంధ, కానాల అంకిరెడ్డి కాలనీ, మెయిన్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్‌తో కలిసి వారు ఆయా కాలనీల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి గత ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఉన్నారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు అబద్ధపు హామీలతో ప్రజల్లోకి వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, న్యాయవిభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, గడ్డం వర ప్రసాదరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మనోహర్, రమేష్, కుళాయప్ప, దశరథరామిరెడ్డి, శ్రీనివాస నాయక్, ధనికొండ నాగేశ్వరరెడ్డి, గజ్జెలరెడ్డి, పెద్దిరెడ్డి, పత్తి మనోహర్, గువ్వల రామకృష్ణారెడ్డి, సుబ్బయ్య, అక్బర్‌బాష, మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష గడువు పెంపు

బేతంచెర్ల: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ -2024 ప్రవేశ పరీక్ష గడువును ఈనెల10 వ తేదీ వరకు పెంచారని ప్రిన్సిపాల్ రాజేష్ తెలిపారు. ప్రవేశ పరీక్ష ఈనెల 27వ తేదీన జరుగుతుందన్నారు. గతేడాది నూతనంగా బేతంచెర్లలో కళాశాల ప్రారంభవ్వగా ప్రవేశ పరీక్షకు 460 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, ఈ ఏడాది 1,072 మంది ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్నారన్నారు.

నాటుసారా విక్రేతల అరెస్ట్

కొలిమిగుండ్ల: మండలంలోని తుమ్మలపెంట, అబ్దులాపురం గ్రామాల్లో ఆదివారం దాడులు నిర్వహించి ఇద్దరు నాటుసారా విక్రేతలను అరెస్ట్ చేసినట్లు బనగానపల్లె సెబ్ సీఐ జోగేంద్ర తెలిపారు. డీటీఎఫ్ సీఐ విజయ్‌కుమార్, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. తుమ్మలపెంటలో గుళ్లగల్ల నాగేంద్ర నుంచి 30 లీటర్ల, అబ్దులాపురంలో దొంతావెంకటేశ్వర్లు నుంచి 20 లీటర్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు.

నేడు వైఎస్సార్‌సీపీ శ్రేణులతో ఎమ్మెల్యే కాటసాని సమీక్ష

కొలిమిగుండ్ల: త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సోమవారం మండల కేంద్రం కొలిమిగుండ్లలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సమీక్ష నిర్వహిస్తారని పార్టీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ బలోపేతం, ఎన్నికల ప్రచారంపై నాయకులతో చర్చిస్తారని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తప్పక హాజరు కావాలని కోరారు.

నేడు ముస్లింలకు మంత్రి బుగ్గన ఇఫ్తార్ విందు

డోన్ : షాదిఖానాలో సోమవారం రాత్రి (8వ తేదీ) 7 గంటలకు ముస్లిం సోదరులకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష విరమించిన అనంతరం ఇఫ్తార్ విందుకు హాజరు కావాలని వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ఆసుపత్రిలో పౌష్టికాహారం పంపిణీ

డోన్ : స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులు, రోగులు, బాలింతలకు ప్రతి ఆదివారం చేపట్టే పౌష్టికాహార పంపిణీ కొనసాగుతోంది. ప్రార్థనా సమయం నిర్వాహకులు జాన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో రోగులకు రొట్టె, గుడ్లు, పప్పు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక రాధాక్రిష్ణ స్వీట్స్ యజమానికి చిదంబరం ఆర్థిక తోడ్పాటునందించినట్లు ఆయన తెలిపారు.

శివపార్వతుల కల్యాణం

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన ఉమా మహేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శివపార్వతుల కల్యాణం ఘనంగా జరిగింది. ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోటబుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో ఏకశిలారూపంలో కొలువైన శివపార్వతులకు అభిషేకం అర్చన తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను వధూవరులుగా ముస్తాబు చేసి కల్యాణోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి



టంగుటూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాటసాని జయమ్మ

బనగానపల్లె : ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ కోరారు. ఆదివారం మండలంలోని టంగుటూరు గ్రామంలో కాటసాని జయమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని జయమ్మ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నేరవేర్చిందన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. టీడీపీ మోసపూరిత మాటలను నమ్మొద్దని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ప్రచారం సందర్భంగా కాటసాని జయమ్మకు గ్రామ ప్రజల నుంచి అపూర్వస్వాగతం లభించింది. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యనాగమద్దిలేటి, ఎంపీటీసీ మహానందిరెడ్డి, ఉపసర్పంచ్ హనుమంతరెడ్డి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్‌కుమార్ రెడ్డి, పెద్దశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు అంబటిరవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



వృద్ధురాలితో మాట్లాడుతున్న కాటసాని ఓబులరెడ్డి

అవుకు: మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని తనయుడు కాటసాని ఓబులరెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని రామాపురంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకుడు చల్లా విక్రాంత్ రెడ్డి, ఎంపీటీసీ పేరం వెంకటసుబ్బారెడ్డి, నాయకులు సుంకారి వెంకటేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, కరస్పాండెంట్ గిరి తదితరులతో కలిసి కాటసాని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శివాలయం వీధి, శెట్టి వీధి, ఆశ్రమం వీధి బస్టాండ్ రోడ్డులోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, గ్రామాల్లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచార కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎంతగా కృషి చేశారో ప్రతి ఒక్కరికీ తెలుసని, అత్యధిక మెజార్టీ అందివ్వాలని ప్రజలను కోరారు. అనంతరం దర్గా లో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అవుకు మండల జేఏసీ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, నాయకులు పాలెం నాగిరెడ్డి, రామచంద్రుడు, మధనగోపాల్ రెడ్డి, రామారావు, బందెల రాము, డీలర్ పుల్లయ్య, నాగేశ్వర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, రెడ్డిగారి రాము, ప్రమోద్‌గౌడ్, శ్రీనివాసరెడ్డి, చెర్లోపల్లె చిన్నకంబగిరి స్వామి, రోగెన్న పాల్గొన్నారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



తెలుగు క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కర్రా గిరిజ

కోవెలకుంట్ల: పట్టణంలో ప్రభోదా సేవా సమితి ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది క్యాలెండర్లను ఆదివారం ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం త్రైత సిద్ధాంత తెలుగు క్యాలెండర్లు, త్రైత సిద్ధాంత భగవద్గీత, హిందూ సంప్రదాయాలు, మన పండుగలు తదితర గ్రంథాలను మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, ఎస్ఐ వరప్రసాద్, చిక్కేపల్లి ప్రసాదరెడ్డి తదితరులకు అందజేశారు. సమితి అధ్యక్షుడు జనార్ధన్, సభ్యులు రామసుబ్బారెడ్డి, మధుసూదన్, సూ ర్యుడు, వెంకటరమణ, సుబ్బరాయుడు, చౌడయ్య, సుబ్బారావు, రాజయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి



ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్

డోన్ : ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి పట్టం కట్టాలని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రజలను కోరారు. పట్టణంలోని పాతపేటలో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధిని స్థానికులకు వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయంతోపాటు అన్ని రంగాల్లో డోన్‌ను అగ్రగామిగా నిలిపిన ఘనత మంత్రి బుగ్గనకే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్, కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, ఆర్ట్ రమణ, కటిక వేణు, రైల్వే నాగేంద్ర, యువజన విభాగం అధ్యక్షుడు రాజవర్ధన్, పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, నాయకులు రైల్వే రమణ, వంశి, పెయింటర్ వెంకటేష్, రాజశేఖర్, మేడా రఘు, రమేష్, బుర్రు శ్రీధర్‌నాయుడు, మాబు తదితరులు పాల్గొన్నారు.